# బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టాలి

- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- 262 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ
- అలంపూర్‌లో ఎమ్మెల్యే అబ్రహంతో కలిసి వంద పడకల దవాఖాన ప్రారంభించిన మంత్రి



పెబ్బేరులో లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, అక్టోబర్ 5 : సీఎంగా కేసీఆర్‌ను మూడోసారి ఆశీర్వదించి మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోరారు. గురువారం పెబ్బేరు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి కోట్లాది రూపాయల వ్యయంతో 12 గ్రామాల్లో ఏర్పాటు చేసిన 28 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెబ్బేరు పట్టణంలో 162, గుమ్మడంలో 100 మందికి డబుల్‌బెడ్రూం ఇండ్లు, జర్నలిస్టులకు నివేశన స్థలాల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న తమకు రాబోయే రోజుల్లో మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెబ్బేరులో డబుల్ బెడ్రూం ఇండ్లకు ఎంపికైన మిగితా లబ్ధిదారులకు, రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి దశల వారీగా గృహ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. అలాగే డబుల్‌బెడ్రూం కాలనీని గేటెడ్ కమ్యూనిటీ కాలనీగా రూపుదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా సాగు నీరు, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు, ప్రతి రైతు కుటుంబానికి రక్షణనిచ్చే రైతు బీమా, రైతు బంధు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. బీసీ బంధు, దళిత బంధుతో చేతి వృత్తులు, స్వయం ఉపాధికి ఊతమిచ్చామని చెప్పారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పే వారిని నమ్మి మోసపోవద్దని నిరంజన్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ పద్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి, వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి, తాసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, నాయకులు వనంరాములు, బుచ్చారెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పోటీ లేదు..

ఉండవెల్లి అక్టోబర్ 5 : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి పోటీ లేదు.. సీఎం కేసీఆర్‌కు ఎవరూ సాటి రారు అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డు ఆవరణలో రూ.23.38కోట్లలతో నూతనంగా నిర్మించిన వంద పడకల దవాఖానను స్థానిక ఎమ్మెల్యే అబ్రహంతో కలిసి మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పైసా ఖర్చు లేకుండా ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కళాశాలను విస్తరించి దేశంలో ఎక్కడాలేని విధంగా వైద్య సేవలు అందిస్తున్నదని చెప్పారు. అలంపూర్ నియోజకవర్గంలో వైద్యసేవల కోసం పక్క రాష్ట్రమైన ఏపీకి వెళ్లేవారు అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే ఇక్కడ వంద పడకల దవాఖానను ప్రారంభించినట్లు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణమైన వైద్యాన్ని అందించేందుగాను సీఎం కేసీఆర్ వంద పడకల దవాఖానను మంజూరు చేసి రెండేండ్లలో భవనాన్ని నిర్మించి నేటి నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి పైసా ఖర్చు లేకుండా నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అలంపూర్‌లో దవాఖానలో డయాలసిస్ వార్డు, అయిజలో 30పడకల దవాఖాన, రూ.38కోట్లతో తెలంగాణ ఏపీ రాష్ట్రాలను కలుపుతూ అలంపూర్-ర్యాలంపాడు బ్రిడ్జితో కలిసి మొత్తం రూ.125.23 కోట్లతో పలు అభివృద్ధి పను లు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ, ఎంపీపీలు రజిత, బీసమ్మ, వైస్‌ఎంపీపీ రాజు, రేణుక, జెడ్పీటీసీలు రాజు, రాములమ్మ, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు లోకేశ్వర్‌రెడ్డి, సర్పంచులు నారాయణమ్మ, రేఖ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



అయిజలో సూపర్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభం

అయిజ, అక్టోబర్ 5 : పట్టణంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్, మున్సిపాలిటీకి చెందిన ఇంటిగ్రేటెడ్ (వెజ్, నాన్‌వెజ్) మార్కెట్‌ను గురువారం రాత్రి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అబ్రహంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకే అందించేందుకు రూ.70 లక్షల నాబార్డ్ నిధులతో ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సింగిల్ విండో ద్వారా సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. అలాగే మున్సిపల్ నిధులు రూ. 3కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ (వెజ్, నాన్‌వెజ్) మార్కెట్‌ను మంత్రి, ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలో రూ.46 కోట్ల వ్యయంతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్, బీటీ రోడ్లు, మిషన్ భగీరథ పథకం, డంపింగ్ యార్డు, ఎఫ్‌ఎస్టీపీ, బ్రిడ్జిలు, సీసీ రోడ్లు, పార్కులు, వైకుంఠ ధామాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, వైస్ చైర్మన్ నర్సింహులు, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాబార్డ్ డీడీఎం షణ్ముఖాచారి, సహకారశాఖ సీనియర్ ఆడిటర్ యాదగిరి యాదవ్, కమిషనర్ నర్సయ్య, ఏఈ గోపాల్, గ్రంథాలయ సంస్థ మాజీ జిల్లా చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు, బీఆర్‌ఎస్ యువ నాయకుడు అజయ్‌కుమార్, పాల్గొన్నారు.



అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- ఈ నెల 8న అచ్చంపేట సాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, అక్టోబర్ 5 : అచ్చంపేట రైతులు, ప్రజల చిరకాలవాంఛ అచ్చంపేట సాగునీటి ప్రాజెక్టు పైలాన్ శంకుస్థాపన చేసేందుకు ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 8న అచ్చంపేటకు వస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నా రు. గురువారం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రజల రుణం తీర్చుకునేందుకు అచ్చంపేట సాగునీటి పథకాన్ని మంజూరు చేయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతిగుంటకు సాగునీరు అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్‌ను ఒప్పించి అచ్చంపేట సాగునీటి ప్రాజెక్టును సాధించుకున్నామన్నారు. సముద్రమట్టానికి 680 మీటర్ల ఎత్తులో ఉన్న అమ్రాబాద్, పదర మండలాలకు సాగునీరు ఇవ్వడం సాధ్యంకాదని గత పాలకులు చేతులెత్తేశారని తనకున్న పరిజ్ఞానంతో ఇంజినీర్లు, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అనేకసార్లు సర్వే చేయించి సాధించామన్నారు. అచ్చంపేట రైతులకు సాగునీరు అందించితీరాలనేది తన లక్ష్యమని అన్నారు. రూ. 2,300కోట్లతో పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 8న మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రాజెక్టును ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమమని వివరించారు. అచ్చంపేటలోని ముస్లిం షాదీఖాన పక్కన బహిరంగ సభ ఉంటుందని, నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు భారీగా తరలివచ్చి మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, వైస్‌చైర్మన్ శైలజ, మాజీ చైర్మన్ తులసీరాం, అమ్రాబాద్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సర్పంచ్ లోక్యానాయక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అడవులను కాపాడడం మన బాధ్యత

అమ్రాబాద్, అక్టోబర్ 5 : అడవులను కాపాడడం మన అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పదర మండలంలోని మద్దిమడుగులో చింతమట్టం ఏకో టూరిజం పార్కును జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బిక్యానాయక్, వైస్ ఎంపీపీ వరుణ్, జెడ్పీటీసీ రాంబాబునాయక్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ విష్ణుమూర్తి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



డబుల్‌బెడ్రూం ఇండ్లను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## సొంతింటి కల తీర్చేందుకే గృహలక్ష్మి : ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ) : పేదలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దముద్దునూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యే మర్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి దేశంలో ఏ ప్రభుత్వం గతంలో, ఇప్పుడూ సరైన చర్యలు చేపట్టడం లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలతో పేదల జీవన ప్రమాణాల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. గతంలో పిట్టగూళ్లలాంటి ఇండ్లు నిర్మించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి భిన్నంగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగా పెద్దముద్దునూరులో పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో కూడా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించామన్నారు. లబ్ధిదారులను త్వరలో గుర్తించి రూ.3లక్షల ఆర్థికసాయం చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో పారదర్శకత పాటిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు, పింఛన్లు, గొర్రెలు, దళితబంధు, బీసీబంధులాంటి పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ పథకాలన్నీ నిరంతరం అమలు జరిగేలా బీఆర్‌ఎస్ ముందుకు సాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధించాలని, సీఎంగా కేసీఆర్‌ను గెలిపించేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బైకని శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 5 : అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ సర్కారు కృషి చేస్తున్నదని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం 11వ వార్డులో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, క్రిస్టియన్‌పల్లిలో బుద్ధుడి విగ్రహం సమీపంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న స్వకుల శాలి సమాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఆదర్శనగర్‌లో రూ.10లక్షల వ్యయంతో నిర్మించున్న అంధుల కమ్యూనిటీహాల్ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రం అమలు చేస్తున్నామని తెలిపారు. తొమ్మిదేండ్లలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, జంక్షన్లు సుందరంగా తీర్చిదిద్దామని, విశాలమైన రోడ్ల నిర్మాణం చేట్టామన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుం డా బైపాస్‌రోడ్డు నిర్మాణం చేపట్టామని, మరో బైపాస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. సాయంత్రం టీడీగుట్ట, మోనప్పగుట్ట కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ వెంకన్న, వైస్ చైర్మన్ గణేశ్, శ్రీరామ జయరామ సంస్థ ఎండీ రాంరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసులు, రాణి, బీఆర్‌ఎస్ నాయకుడు రాజు తదితరులు ఉన్నారు. అదేవిధంగా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మం త్రి శ్రీనివాస్‌గౌడ్ 200మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమాశాఖ అధికారి రవీంద్రనాథ్, మైనార్టీ నేతలు ఉన్నారు.



జాండ్ర కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 5 : ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఆర్థోపెడిక్ వార్డులో మూడు ఆధునాతన ఆర్థో ఆపరేషన్ థియేటర్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేశ్, దవాఖాన సూపరింటెండెంట్ జీవన్, ఆర్థోపెడిక్ హెచ్‌వోడీ రాంకిషన్, ఆర్‌ఎంవోలు, మున్సిపల్ చైర్మన్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.